కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 27 ఆగష్టు 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## పెన్షన్ బిక్ష కాదు.. మన హక్కు



3

## ఖమ్మం పరువు తీసిన

# కేటుగాళ్లు..

- ఖమ్మంలో 10 హాస్పిటల్స్‌పై సీఐడీ కేసులు..?
- నకిలీ బిల్లులతో సీఎంఆర్‌ఎఫ్‌కే కన్నం..
- అరెస్టులకు రంగం సిద్ధం..?
- హాస్పిటల్స్ గుర్తింపు రద్దు చేసే అవకాశం







ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మాయ మాయా.. అంతా మాయ.. రోగులూ లేరు.. వైద్యం అందించిన దాఖలాలూ లేవు.. మందులూ లేవు.. వ్యాధి నిర్ధారణ పరీక్షలు అసలే లేవు..కానీ రూ. కోట్లల్లో బిల్లులు ఇవ్వాలంటూ ఏకంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులకే కన్నం వేసి... ప్రయివేటు హాస్పిటళ్లు నడిపిస్తున్న కొందరు కేటుగాళ్లకు సంబంధించిన సంచలన కథనం ఇది. నానాటికీ వైద్యం వ్యాపార మయం చేస్తున్న కొందరు ప్రయివేటు వైద్య శాలల యాజమాన్యాల బరితెగింపు ఎలా ఉందో మిగతా 2లో..

CHIEF MINISTER'S RELIEF FUND

## ప్రజా సమస్యల పరిష్కారంలో సోషల్ మీడియాదే కీలకపాత్ర

- సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

3



## స్మార్ట్ కిడ్జ్‌లో శ్రీ కృష్ణాష్టమి సంబరం

4





## ఫీజుల ముసుగుల్లో శ్రీ చైతన్య దందా

- అవినీతిపై సీబీఐ,ఈడి తో విచారణ జరిపించాలి

4

## ఖమ్మం పరువు తీసిన

# కేటుగాళ్లు..

(మొదటిపేజీ తరువాయి..)

ఒక సారి ఈ కథనం చదవాల్సిందే. కనీసం వైద్య వృత్తికి ఏమాత్రం సంబంధంలేని ప్రయివేటు వ్యాపారులు వైద్యాన్ని ఒక వ్యాపార వస్తువుగా మలిచి వైద్య విద్య చదివిన వైద్యులను నియమించుకుని ఎంచక్కా రోగులను ఆకర్షించేలా కలర్ ఫుల్ బ్రోచర్లు, హెూర్డింగులు పెట్టి... లేని వైద్య సేవలన్నీ ఉన్నట్టుగా కట్టు కథలు అల్లడమే కాకుండా తమ వద్దకు వచ్చే రోగులను నిలువు దోపిడీ చేస్తూ ఒక పక్క పరీక్షల పేరుతో, మరో పక్క నాణ్యతలేని మందులు అంట గట్టి అధిక ధరలు గుంజుతూ.. లక్షలు వసూలు చేస్తూ తమ వ్యాపారాన్ని మూడు రక్త పరీక్షలు, ఆరు ఆపరేషన్లుగా వర్ధిల్లేలా మార్గం ఎంచుకున్నారు. అసలు సిసలైన వైద్యులకే అంతుచిక్కని విధంగా... పేషెంట్లను రాబడుతూ... కొందరు రాజకీయ నాయకులను అడ్డుపెట్టుకుని యధేచ్ఛగా కోట్లు కొల్లగొడుతున్నారు. ఇంతటితో ఆగకుండా ఏకంగా సీఎం రిలీఫ్ ఫండ్‌కే కన్నం వేసి పట్టుబడ్డారు. సీఎం రిలీఫ్ ఫండ్‌లో నకిలీ బిల్లులు పెట్టి నిధులు పెట్టారన్న అభియోగంతో ఒకటి కాదు రెండు ఏకంగా తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 28 ప్రయివేటు హాస్పిటల్స్‌పై సీఐడీ కేసులు నమోదు చేసింది. అందులో ఒక్క ఖమ్మం జిల్లాలోనే ఏకంగా పది హాస్పిటళ్లు ఉండటం సంచలనం రేకిస్తోంది. రాజకీయంగా, సామాజికంగా ఎంతో చైతన్య వంతమైన జిల్లాగా పేరు ప్రతిష్ట కలిగిన ఖమ్మం జిల్లాలో పది ప్రయివేటు హాస్పిటళ్లు ఇలాంటి కుంభకోణానికి పాల్పడి ఏకంగా జిల్లా పరువు తీశారు. వైద్యం వ్యాపారం చేసిన కొందరు ప్రయివేటు హాస్పిటళ్ల యాజమాన్యాలు ఏకంగా దిగ్గజాల్లాంటి ముగ్గురు మంత్రులున్న ఖమ్మం జిల్లా పరువు తీశారు. కాగా సీఎం రిలీఫ్ ఫండ్‌కే కన్నం వేసిన ఈ కిలాడీలను సీఐడీ అరెస్టు చేసే అవకాశాలున్నాయనీ, ఆయా హాస్పిటళ్ల గుర్తింపు(రిజిస్ట్రేషన్)ను రద్దు చేసే అవకాశాలున్నాయని జిల్లాలో జోరుగా చర్చ జరుగుతోంది.

**సిఎంఆర్ఎఫ్ కుంభకోణంలో ఖమ్మం ప్రయివేట్ ఆసుపత్రులు టాప్**

ప్రస్తుతం ఒక పక్క హైడ్రా గురించి రాష్ట్ర వ్యాప్తంగా తెగ చర్చ జరుగుతుండగా అదే సమయంలో తాజాగా మరో అక్రమం సంచలన కలిగిస్తోంది. తెలంగాణలో సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) స్కాం ప్రకంపనలు రేపుతోంది. రోగులకు చికిత్స అందించకుండానే నకిలీ బిల్లులు సృష్టించి కోట్ల రూపాయలను మింగేసిన కేటుగాళ్లకు సీఐడీ షాక్ ఇచ్చింది. హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ, కరీంనగర్, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లోని 28 ప్రైవేట్ దవాఖానలపై సోమవారం సీఐడీ ఎస్ఐఆర్ నమోదు చేసింది. మాజీ ఎమ్మెల్యేలు, అధికారులు, దవాఖానల సిబ్బంది కుమ్మక్కై నిధులు నొక్కేసినట్లు నిర్ధారించింది. సచివాలయంలోని సీఎంఆర్ఎఫ్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐడీ విచారణ చేపట్టగా ప్రైవేట్ దవాఖానల అసలు రంగు బయటపడిరది. కాగా తెలంగాణలో నకిలీ సీఎంఆర్ఎఫ్ నిధులు కొల్లగొట్టిన 28 హాస్పిటళ్లలో ఒక్క ఖమ్మం జిల్లాలోనే ఏకంగా 10 హాస్పిటళ్లు ఉండటం సంచలనంగా మారింది. అందులో ఖమ్మం నగరానికి చెందిన శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీ శ్రీకర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, గ్లోబల్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, డా. జే అర్. ప్రసాద్ హాస్పిటల్, శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, వైష్ణవి హాస్పిటల్, సుజాత హాస్పిటల్, న్యూ అమృత హాస్పిటల్, ఆరెంజ్ హాస్పిటల్, మెగశ్రీ హాస్పిటల్, బోనకల్ ఉన్నాయి.

**గతంలోనే విచారణ చేసి నిగ్గు తేల్చిన సీఐడీ**

సరిగ్గా ఏడాది క్రితం అనాటి రెవెన్యూ విభాగం అధికారి డిఎస్ఎన్ మూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐడి అధికారులు లోతుగా విచారణ జరుపగా నకిలీ సిఎం ఆర్ ఎఫ్ కుంభకోణం వెలుగు చూసింది. ఖమ్మం నగరంలోని శ్రీవినాయక మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి ద్వారా నకిలీ బిల్లులు సమర్పించి సిఎంఆర్ఎఫ్ నిధులను అందుకున్నారన్న ఆరోపణలు రావడంతో ఆనాడే ఆయా ఆసుపత్రిపై హైద్రాబాద్ సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. సూర్యాపేట జిల్లా జాన్ పహాడ్, మంగళదుబ్బ తండాకుచెందిన ఇద్దరు వ్యక్తులు మిర్యాలగూడెంలోని ఒక ఆసుపత్రి పేరిట రూ. 4. 5లక్షలకు, ఖమ్మం నగరంలో శ్రీ వినాయక ఆసుపత్రి పేరుతో రూ. లక్ష వరకు సిఎంఆర్ఎఫ్ పేరుతో నిధులను కాజేశారని ప్రభుత్వం విచారణ నిర్వహించింది. ఈ కేసులో గత ఏడాది నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి ఖమ్మం

**పలు సెక్షన్ల కింద కేసులు నమోదు...**

రాష్ట్రంలో మొత్తం 28 హాస్పిటల్స్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ దుర్వినియోగం అయినట్లు సీఐడీ విభాగం దర్యాప్తులో తేలింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ వ్యవహారం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్లడంతో ఆయన సీఐడీ దర్యాప్తునకు ఆదేశించారు. ప్రయివేటు ఆస్పత్రుల యాజ మాన్యాలు, కొద్దిమంది ఉద్యోగులు, ప్రయివేటు ఏజెంట్లు కుమ్మక్కై ఈ అక్రమానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. చెక్కుల క్లియరెన్స్ సందర్భంగా ఈ వ్యవహారం బయటికి పొక్కడంతో రెవెన్యూ (సీఎంఆర్ఎఫ్) విభాగం సెక్షన్ ఆఫీసర్ డీఎస్ఎన్ మూర్తి ఫిర్యాదు మేరకు సీఐడీ అధికారులు సెక్షన్ 420, 465, 468, 471 రెడ్ విత్ 511 కింద కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లా ల్లోని 28 ఆస్పత్రులు ఈ అవకతవకలకు పాల్పడి నట్లు నిర్ధారణ అయింది. నకిలీ బిల్లులు సమర్పి ంచడంతో పాటు సంతకాలు ఫోర్జరీ చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఒక్క ఖమ్మం జిల్లాలోనే 10, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 10, ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో మూడు చొప్పున, కరీంనగర్ లో రెండు హాస్పిటల్స్ పైన సీఐడీ కేసులు నమోదు చేసింది.

నగరంలోని శ్రీవినాయక ఆసుపత్రి పై కేసు నమోదు చేశారు. దీంతో పాటు ఖమ్మం జిల్లా కేంద్రంలోని మొత్తం పది ప్రయివేట్ ఆసుపత్రులపై సిఐడి పోలీసులు కేసు నమోదు చేశారు. రోగులకు చికిత్స చేయకుండానే చేసినట్లు ముఖ్యమంత్రి సహాయ నిధికోసం బిల్లులను అందించినందుకుగాను ఆయా ఆసు పత్రులపై సిఐడి పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించారు. ఆ తరువాత ఈ కేసును సిసి ఎస్ నుంచి సిఐడికి అప్పగించారు. ఇలాంటి దగాకోరు హాస్పిటళ్లను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని, ఆయా హాస్పిటళ్ల గుర్తింపును రద్దు చేయాలన్న డిమాండ్ వినిపిస్తోంది. ఇందులో ఎక్కువ హాస్పిటళ్ల యాజమాన్యాలు వైద్య రంగానికి ఏమాత్రం సంబంధం లేని వ్యక్తుల చేతుల్లో ప్రజా వైద్యం బంధీ అయిందన్న వాదన వినిపిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# శ్రీనిధి డిగ్రీ కలశాలలో అంబరాన్నంటిన కృష్ణాష్టమి సంబరాలు





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణంలోని శ్రీనిధి డిగ్రీ కలశాలలో కృష్ణాష్టమి వేడుకలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమా నికి కలశాల చైర్మన్ అనిల్‌కుమార్ నెహ్రూ హాజరై కృష్ణాష్టమి వేడుకల్లో అత్యంత ప్రధానమైంది ఉట్టి కొట్టే సంబరం .ఈ సంబరంలో యువత ఉత్సాహంగా పాల్గొంటారు. ఉత్తరభారతంలో దీనిని దహి హండీ అని పిలుస్తారు. ఇంటింటికీ వెళ్లి మట్టికుండలో పెరుగు, పాలు సేకరించి దానిని ఉట్టిలో పెట్టి ఆ తర్వాత పొడవైన తాడుతో కట్టి క్రిందకి పైకి లాగుతూ ఉంటే ఆ ఉట్టిని పగలగొట్టడానికికి వేరొకరు ప్రయత్నం చేస్తుంటారు. ఈ సంబరం అందరిలోనూ ఆనందాన్ని నింపుతుందని పెద్దలు భావిస్తుంటారు అని  అన్నారు .అనంతరం శ్రీకృష్ణుని జన్మ వృత్తాంతాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి జూనియర్  ప్రిన్సిపాల్ టి రమేష్ డిగ్రీ కలశాల ఏఓ సాంబ  వైస్ ప్రిన్సిపాల్  బుచ్చిబాబు మరియు అద్యపకులు విద్యార్ధులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో సోషల్ మీడియాదే కీలకపాత్ర

- **సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం...**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** ప్రజలు సమస్యలు పరిష్కరించడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సోషల్ మీడియా రాష్ట్ర స్థాయి రెండు రోజులు రాజకీయ శిక్షణా తరగతులు సుందరయ్య భవన్ లో ప్రారంభం అయ్యాయి. సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన మీడియా కార్పొరేట్ కనుసన్నల్లో మెలుగుతున్న దశలో సోషల్ మీడియా గ్రామీణ స్థాయిలో ప్రజా ఇబ్బందులను వెలుగు తీయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాల లో దివాలా కోరు విధానాలను ఎండగట్టాలన్నారు. ఖమ్మంలోని సోమవారం సుందరయ్యభవన్‌లో ఏర్పాటు చేసిన సిపిఎం రాష్ట్ర సోషల్ మీడియా శిక్షణా తరగతులలో తమ్మినేని ప్రారంభ ఉపన్యాసం చేశారు. సోషల్ మీడియాతో యువత ప్రభావితమవుతోందని, అందుకే ఆధునిక







ఆలోచనలతో కూడిన పార్టీ కార్యక్రమాలను మీడియా ద్వారా తెలియజేయనున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లుగా సామాజిక



మార్పులో సోషల్ మీడియా కీలక భూమిక పోషించిందని అన్నారు. కొన్ని రాజకీయ పార్టీల కార్యకర్తలు సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ముందుకుసాగుతున్నారని తెలిపారు. పార్టీ పనివిధానం, సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేయడంలో సరైన కార్యాచరణ లేక తమ నాయకత్వం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుందని అన్నారు. దేశంలో %దీజీ% ప్రభుత్వం మూడోవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో పిచ్చి అబద్దాలతో సోషల్ మీడియాలో విషం వెదజల్లే పనిలో %దీజీ% శ్రేణులు వున్నారు అని విమర్శించారు. ఫేక్ వీడియోలతో విద్వేషాలు నింపే పనిలో వున్నారు అని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు చెప్పే విధంగా సోషల్ మీడియాలో పార్టీ శ్రేణులు పని చేయాలని కోరారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్ , ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు బండారు రవికుమార్, జగదీష్, వై విక్రమ్, సుందర్, శంకర్ , నర్సిరెడ్డి , గొడుగు వెంకట్ యాటలసోమన్న తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు లబ్ధిదారులకు ఎం.ఎల్.సి. అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసుతో మంజూరైన సి.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కులను సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు లబ్ధిదారులు ఎం.వెంకటేశ్వర్లు, జి.వాణి, ఆర్.కనకయ్య, బి.నాగమణి, మడుపల్లి నాగమల్లేశ్వరి, ఎ.వంశీ తదితరులకు సోమవారం ఖమ్మం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనం నందు అందజేశారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు, కార్మికులకు, కర్షకులకు అండగా ఉండటమే సిపిఎం పార్టీ లక్ష్యమన్నారు. ఎం.ఎల్.సి. నర్సిరెడ్డి సిఫారసుతో ఇప్పటి వరకు జిల్లాలో సుమారు 2 కోట్ల రూ.లకు పైగా లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. ద్వారా చెక్కులు అందించడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు సహాయం అందించడంలో సహకరించిన ఎం.ఎల్.సి. నర్సిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. వైద్యం భారంగా మారిన నేటి రోజుల్లో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ఆర్.ప్రకాష్, నేలకొండపల్లి మండల నాయకులు రచ్చా నర్సింహారావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని పరిమళింపచేసిన మాతృమూర్తి మదర్ థెరిసా..



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** మదర్ థెరిసా జయంతి సందర్భంగా స్థానిక ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు బీఆర్ఎస్ కేవీ నాయకులు నెమలి కిషోర్ మాతంగి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆసుపత్రి ప్రాంగణంలో వున్న థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి వారికి ఘన నివాళి అర్పించిన.ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు అనంతరం వారు మాట్లాడుతూ ఐక్యమత్వానికి దారి చూపగలిగేది కేవలం పవిత్రమైన ప్రేమ అంటూ ఎంతోమంది అనాధలకు ప్రేమను పంచిన గొప్ప మనస్సువున్న మాతృమూర్తి.మురికి వాడల్లో అత్యంత నిరు పేదల మధ్య జీవనం గడుపుతూ వాళ్లకు సేవలు చేస్తూ వారి పిల్లలకోసం భహిరంగ పాఠశాలలను ఏర్పాటుచేసి మానవత మూర్తి అయిన మదర్ థెరిసా ని మనందరం ఆదర్శనంగా తీసుకోని ముందుకు సాగాలని చెప్పారు.ఈ కర్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నగర ప్రచార కార్యదర్శి షకీనా,నూర్ బాషా సంఘం రాష్ట్ర నాయకులు సిద్దా సాహెబ్, 21 వ డివిజన్ పార్టీ ఇన్చార్జి ఉస్మాన్,ఆరెంపుల వీరభద్రం,ఎడవెల్లి బిక్షం ,కంపాటి రవి ,ప్రవీణ్ ,మల్లేష్ ,జ్యోతి , వెంకట్ ,తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ బిక్ష కాదు.. మన హక్కు

- **పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయండి**
- **సన్నాహక సమావేశంలో జిల్లా జె ఏ సి తీర్మానం**



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

నూతన పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించిన సెప్టెంబర్ 1 వ తేదీని పెన్షన్ వ్యతిరేక దినాన్ని విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ, ఉద్యోగ జె ఏ సి పిలుపునిచ్చింది. సోమవారం టిఎన్‌జిఓస్, టిజిఓస్ ఆధ్వర్యంలో టిఎన్‌జి ఓస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పలు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సెర్ఫ్,ఇతర సంఘాల నాయకులు పాల్గొని నిరసన దినానికి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. నూతన పెన్షన్ విధానం ఉద్యోగుల భవిష్యత్ లేకుండా చేసిందని ఆందోళన వ్యక్తంచేశారు. ఉద్యోగుల పాలిట శాపంగా పరిణమించిన నూతన పెన్షన్ మహమ్మారి ని పూర్తిగా నిర్మూలించే వరకు సమఖ్యంగా ఉద్యమించాలని ముక్త ఖంఠంతో పిలుపునిచ్చారు. ఈ నిరసన రాష్ట్రంలోనే మహోద్యముగా గుర్తింపు పొందేలా సన్నద్ధం, సమాయాత్తం కావాలని కోరారు. తోలుతగా నిరసన ర్యాలీతో ఆరంభమయినా ఈ నిరసన కార్యక్రమం దానికి అంతం అయ్యేవరకు వారిపక్షన నిలబడాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఖమ్మం నడీ బొడ్డున ఉన్నటువంటి అమర వీరుల స్థూపం వద్దనుండి నిరసన ర్యాలీ ప్రారంభించాలని అక్కడినుండి ధర్నా చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి పెద్దఎత్తున నిరసన తెలపాలని నిర్ణయించారు. పీఆర్ టీయూ అధ్యక్ష కార్యదర్శులు, యలమద్ది వెంకటేశ్వర్లు, ఆర్ రంగారావు, యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు, జివి నాగ మల్లేశ్వరరావు పి నాగేశ్వరరావు, టీఎస్ టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, బి మంగ్య నాయక్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు, ఏవి నాగేశ్వరరావు, టీఎస్ టిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జి పాపలాల్ ఎస్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎస్ కె .మత్సలర్, టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, బి వీరూ నాయక్ నాల్గోవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బిక్కు, రమణ డ్రైవర్ల సంఘము వెంకటేశ్వర్లు, వేణు సర్ఫ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ రావు, అనురాధ, టి ఎన్ జి ఓస్ కో కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్, సభ్యులు జడ్ ఎస్ జైపాల్, శ్రీధర్ సింగ్, టి ఎన్ జి ఓస్ గుంటిపల్లి శ్రీనివాస్, తాళ్లూరి శ్రీకాంత్, దుర్గా ప్రసాద్, పెద్దినేని రాధాకృష్ణ, ఎన్ జి ఓస్ మాజీ జిల్లా అధ్యక్షులు పి రాజారావు, సగ్గుర్తి ప్రకాష్ రావు తదితరులు ఉన్నారు.

# ఫీజుల ముసుగుల్లో శ్రీ చైతన్య దందా

- **అవినీతిపై సీబీఐ,ఈడి తో విచారణ జరిపించాలి**



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** సోమవారం పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని అధిక ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలను రద్దు చేయాలని. శాంతియుతంగా ధర్నా చేస్తున్న పిడిఎస్యు నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా.... ఈ సందర్భంగా. పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ మాట్లాడుతూ.. ఆంధ్ర కార్పొరేట్



విద్యాసంస్థ శ్రీ చైతన్య పేరుతో తెలంగాణలో అక్రమంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి వేలకోట్ల రూపాయల అవినీతి చేస్తున్న తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థలపై సీబీఐ,ఈడి తో విచారణ జరిపించాలని, అక్రమంగా జిల్లాల్లో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలను రద్దు చేయాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్ యూ డిమాండ్ చేస్తుంది. తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టం అమలులో లేదు. విద్యాహక్కు చట్టం అమలు చేయడం లేదు. లక్షల రూపాయలను వసూలు చేస్తూ దానికి తగిన విధంగా విద్యార్థులకు విద్యను, హాస్టల్ సౌకర్యాన్ని ఇవ్వడం లేదు. ఇటీవలే అనేక జిల్లాల్లో హాస్టల్ లో ఉంటున్న విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేవని, కనీసం విద్యార్థులకు పెడుతున్న భోజనం నాణ్యంగా లేదని, హాస్టల్స్ లో ఉంటున్న విద్యార్థులు జైల్లో ఉన్నట్టు ఉంటున్నామని వాపోతున్నారు. ఇది వీళ్ళ ధనధాహానికి పరాకాష్ట. రవాణా శాఖ నిబంధనలు పాటించకుండా, బస్సుల ఫిట్నెస్ లేకుండా బస్సులు నడపడం ద్వారా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అభం శుభం తెలియని అనేకమంది విద్యార్థులు దీని ద్వారా ప్రమాదాలకు గురవుతున్నారు.

నిబంధనలకు తూట్లు పొడుస్తూ, పేద మధ్య తరగతి విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను వెంటనే రద్దు చేయాలని, 2025- 26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ నిలిపివేస్తూ విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. వీరి విచ్చలవిడి ఫీజులు దోపిడీ అవినీతిపై సిబిఐ ఈడి లాంటి దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాము. దీని కొరకు రేపు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల ముందు ఆందోళన చేపడుతున్నాము. దీనిని జయప్రదం చేయాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రత్యక్షంగా సీబీఐ,



ఈడి, ఏసీబీ కూడా ఫిర్యాదు చేస్తామని రెండు రోజుల్లో విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఈ జిల్లా కమిటీ సభ్యులు సాగర్ రామకృష్ణ గోపి అజయ్ వినోద్ అనూష పాల్గొన్నారు.

# ఇమ్మడి సాయమ్మ మృతదేహం పై ఎర్ర జెండా కప్పి నివాళులు





**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఇమ్మడి గోవింద్ మాతృమూర్తి, గోపాలపురం గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతి పరురాలు ఇమ్మడి సాయమ్మ (65)అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఇమ్మడి సాయమ్మ మృతదేహం పై సిపిఎం గార్ల మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ ఎర్రజెండాను కప్పి, పూల మాల లతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా నాయకులు భూక్య హరి నాయక్,డోర్నకల్ మండల కార్యదర్శి బొమ్మన అశోక్, దాసరి మల్లేశం, మండల కమిటీ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, బి.ఉపేందర్ రెడ్డి,సిహెచ్. ఎల్లయ్య,గోపాలపురం శాఖ సభ్యులు, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, గోర్రెల మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బోల్లం అశోక్,ఐద్వా నాయకురాలు అలావాల సత్యవతి,మల్లెల నాగమణి,తాళ్లపల్లి రమా,చింత మౌనిక,వివిధ పార్టీ ల నాయకులు కట్టె బోయిన శ్రీనివాస్,,జడ సత్యనారాయణ, గుగులోత్ సక్రు, ఐ.వెంకటరెడ్డి, జె.వెంకన్న తదితరులు ఉన్నారు...

# స్మార్ట్ కిడ్జ్‌లో శ్రీ కృష్ణాష్టమి సంబరం





**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు సంబురంగా జరిగాయి. పాఠశాల చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధా గోపికల వేషధారణలతో కోలాటం నృత్యాలతో వేడుకల్లో పాల్గొన్నారు. బృందావనంలో శ్రీకృష్ణుడు పిల్లనగ్రోవి వాయించుతూ గోపికల చుట్టూ ఉత్సాహంగా తిరిగే సన్నివేశాలను విద్యార్థులు ప్రదర్శించారు. శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీకృష్ణుడు గోవర్ధనగిరి పర్వతాన్ని చిటికెన వేలితో ఎత్తి గోవులను ప్రజలను రక్షించిన సన్నివేశాలను విద్యార్థులు ప్రదర్శించారు చిన్న కృష్ణుని పాదముద్రలతో చేసిన రంగవల్లులు విశేషంగా ఆకర్షించాయి తమ చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణ వెన్న ముద్దలు తినే సన్నివేశాలను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు మురిసిపోయారు శ్రీకృష్ణాష్టమి వేడుకలతో పాఠశాల ఆవరణ అంతా కూడా కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ శ్రీకృష్ణుని బోధనలు సమాజాన్ని సమూలంగా మార్చే విధంగా ఉన్నాయన్నారు. దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం శ్రీకృష్ణుని లీలలు దోహదపడ్డాయని వివరించారు. మంచినీ కాపాడడం కోసం శ్రీకృష్ణుడు నిర్వహించిన సాహసోపేత త్యాగాలు మరువలేనియని ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలపై టౌన్ ఎస్ఐ దృష్టి : టౌన్ ఎస్ఐ సంధ్య



**మధిర,ఆగస్టు26:** మధిర ఆర్ వి కాంప్లెక్స్ వద్ద నిత్యం రద్దీ గా ఉండే ప్రదేశం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. ఆర్ వి కాంప్లెక్స్ లో ఉన్న షాపులకు వెళుతున్న ప్రజలు రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు.. వాహనదారులపై చర్యలు తీసుకునేందుకు ముందడుగు వేస్తున్న మధిర టౌన్ ఎస్ఐ సంధ్య సిబ్బందితో కలిసి ఆర్ వి కాంప్లెక్స్ వద్ద పార్కింగ్ వానలకు ఇబ్బందిగా రాకుండా పార్కింగ్ చేయాలని వనగలను కాంప్లెక్స్ యజమానులకు తెలియజేశారు.

# గీత కార్మికుల బాధ్యత ప్రభుత్వానిదే..

- **మంత్రి పొంగులేటి శీనన్న**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** గీత కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో మంత్రి, గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ పథకాన్ని ప్రారభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కల్లు గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ఆధునిక టెక్నాలజీ తో రూపొందించిన కిట్లను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. హైదరాబాద్ ఐఐటి ప్రత్యేకంగా ఇట్టి కిట్ల రూపకల్పన చేసిందని ఆయన తెలిపారు. బిసి కార్పొరేషన్, ఎక్సైజ్ శాఖల ద్వారా తెలంగాణ కల్లు గీత కార్మికుల సహకార ఆర్థిక సంఘం, హైదరాబాద్ సహకారంతో సేఫ్టీ కిట్లను లబ్దిదారులకు అందజేస్తున్నట్లు మంత్రి అన్నారు. గీత కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వారిని ఆపద నుంచి కాపాడేందుకు ఐఐటీ నిపుణులతో 'కాటమయ్య రక్షణ కవచం(మోకులు)' సేఫ్టీ కిట్లను తయారు చేయించామని ఆయన



అన్నారు. కులవృత్తులకు అన్ని విధాలా చేయూత అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తెలిపారు. కల్లు గీత కార్మికుల ప్రాణాలకు ప్రజా ప్రభుత్వం అభయ హస్తం కాటమయ్య రక్షణ కవచమని ఆయన అన్నారు. ఈత, తాటి వనాల పెంపు ద్వారా గీత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. కల్లు గీత కార్మికుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని, ఇక నుంచి ఎవరూ చెట్టుపై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రత్యేక కిట్లను తయారు చేసిందని, కాటమయ్య రక్షణ కవచం పేరిట 6 పరికరాలున్న కిట్‌ను సిద్ధం చేసిందని పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత చెట్లు పెంచేలా చర్యలు తీసుకుంటామని, వన మహోత్సవంలో భాగంగా తాటి, ఈత చెట్ల పెంపకం చేపట్టాలని మంత్రి అన్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లలోని రోడ్ల పక్కన, చెరువుగట్లు, కాలువ గట్ల దగ్గర తాటి, ఈత చెట్లు పెంచేలా చర్యలు తీసుకుంటామన్నా రు. ప్రమాదానికి గురై మరణించిన గీత కార్మికులకు రూ. 5 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇర్రిగేషన్ ఇఇ వెంకటేశ్వర రావు, తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపాలిటీ అస్తవ్యస్తం

- **పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు**

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి :** మధిర మున్సిపాలిటీలో పారిశుద్ధ సమస్యపై బాధ్యతారాహిత్యంతో ప్రవర్తిస్తున్న తీరును ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు.మున్సిపాలిటీ పన్నులు వసూలు చేసే విధానంలో ఉన్న శ్రద్ధ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమవుతున్నారు. ప్రస్తుతం వార్డులలో ఉన్న చెత్తను తొలగించడంలో సిబ్బందికి సూచనలు చేయటంలో పూర్తిగా అధికారులు విఫలమవుతున్నారు. ప్రజల అవసరాలను గుర్తించని మున్సిపల్ అధికారులు ఈ వర్షాకాలం ప్రారంభంలో మధిర చుట్టుపక్కల అనేక రకాల సీజనల్ వ్యాధులు రాకుండా పల్లెటూర్లలో గ్రామపంచాయతీ వాళ్ళు అనేక ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు అయినా మధిర మున్సిపాలిటీ పాలకవర్గం మరియు మున్సిపల్ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు ప్రవర్తిస్తున్నారు. ఇంటి పన్నులు పంపు బిల్లులు కట్టించుకోవడంలో ఉన్న శ్రద్ధ ప్రజల ఆరోగ్యాల మీద ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రస్తుత పాలకవర్గం ప్రస్తుత మున్సిపల్ సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు. వార్డులో ఉన్నటువంటి చెత్త గురించి మున్సిపాలిటీ వారికి ఎన్నిసార్లు చెప్పిన కనీసం స్పందించే పరిస్థితులు కూడా లేవని ప్రజలు





విమర్శిస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది రోడ్డు మీద ఉన్న చెత్తను తొలగించడంలో తీరిక లేక రోజులు వెళ్ళబుచుతున్నారు. అదేమని అడిగితే ఆ చెత్త ప్రైవేటు స్థలంలో ఉంది మేము తీయం అని మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యమైన సమాధానం చెబుతున్నారు. మధిరలో ఏ వార్డులో కానీ ఏ ఒక్క రోడ్డు సవ్యంగా లేదు వర్షాకాలంలో వర్షం వస్తే ఎక్కడపడితే అక్కడ నీరు నిల్వ ఉండి వాహనదారు లు పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఏ రోడ్డు చూసిన గుంతల మయంగా ఉండి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పాలకపక్షానికి గాని మున్సిపల్ సిబ్బందికి గాని ప్రజా సమస్యలు పట్టవా ప్రజలకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఈ మధిర మున్సిపాలిటీ పాలకవర్గానికి లేదా అని ప్రజలు పూర్తిస్థాయిలో నిరసన తెలియజేయకముందే తక్షణం ప్రతి వార్డులో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించడానికి మున్సిపల్ సిబ్బంది ప్రస్తుత పాలకవర్గం కృషిచేసి ప్రజలకు తక్షణం మౌలిక సదుపాయాలు కల్పించాలని అదేవిధంగా కాలువల్లో పూడికపోయినా పూడికలను తీసి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించి దోమల మందును మరియు బ్లీచింగ్ పౌడర్ ను ప్రతి వార్డులో కాలువలు వెంట చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ సిబ్బంది మధిర మున్సిపల్ పాలకవర్గం స్పందించి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.ప్రతి వార్డులో కుక్కలు స్వైర విహారం చేస్తూ రాత్రిపూట ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న సందర్భాలు ఉన్నాయి .కావున వీటన్నిటిపై మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు